

సందడిగా బైక్ ర్యాలీ



ర్యాలీలో నృత్యాలు

వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం

- వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్
- 91, 92 వార్డుల్లో భారీ బైక్ ర్యాలీ
- అధిక సంఖ్యలో హాజరైన కార్యకర్తలు, అభిమానులు



ఆకట్టుకున్న తప్పెటగుళ్లు



బాజి జంక్షన్‌లో ఆడారి ఆనంద్‌కుమార్‌కు స్వాగతం పలుకుతూ దిష్టి తీస్తున్న మహిళ

గోపాలపట్నం : పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సా ర్‌సీపీ విజయం ఖాయమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్య ర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. అడుగడుగునా ప్రజల అభిమానం, మద్దతు తనకు లభిస్తోంద న్నారు. జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో శుక్రవారం కుమారి కల్యాణ మండపం నుంచి 91 వార్డుల్లో నిర్వహిం చిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఆడారి మాట్లాడుతూ పశ్చిమ నియోజ కవర్గంలో ఎమ్మెల్యేగా పని చేసిన వ్యక్తి ప్రజలకు దూరమయ్యాడన్నారు. వారి బాగోగులు పట్టించు కోలేదని ప్రజలే స్వయంగా చెబుతున్నారన్నారు. తాను వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించిన తరువాత నిత్యం ప్రజల్లోనే ఉన్నానని చెప్పారు. సమస్యలు తెలుసుకుని పరిష్క రించానని తెలిపారు. అందుకే ఏ వార్డులో ప్రచారా నికి వెళ్లినా ఎంతో అభిమానంతో ప్రజలు మద్దతు తెలుపుతున్నారన్నారు. కుమారి కల్యాణ మండపం నుంచి ప్రారంభమైన ర్యాలీ బీఆర్‌టీఎస్ రోడ్డు మీదుగా బాజి జంక్షన్, పాత గోపాలపట్నం వరకు నిర్వహించారు. పాత గోపాలపట్నంలో పాద యాత్ర చేశారు. ఇక్కడి నుంచి తిరిగి బైక్ ర్యాలీ నిర్వహించారు. బాజి జంక్షన్ ఎస్సీ కాలనీ బీఆర్‌టీ ఎస్ రోడ్డులో శ్మశాన వాటిక జంక్షన్ వద్ద యూటర్న్ తీసుకుని ధరణి అపార్ట్ మెంట్ వద్ద నుంచి లక్ష్మీన గర్, ఇందిరానగర్ వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో పాదయాత్ర చేశారు. ఈ సంద ర్భంగా నందమూరినగర్‌కు చెందిన కొందరు యువకులు పార్టీలో చేరారు. వీరికి ఆడారి ఆనంద్ కుమార్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ర్యాలీలో తప్పెటగుళ్లు, చిడతలు, చిచిత్రవేషధార ణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివా సరావు, 92వ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమా నులు యువకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రాష్ట్రాభివృద్ధి జగన్‌తోనే సాధ్యం



ప్రకాష్‌నగర్‌లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు

సింథియా : రాష్ట్రాభివృద్ధి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యపడుతుందని 62వ వార్డు కార్పొ రేటర్ బల్ల లక్ష్మణరావు పేర్కొన్నారు. వార్డులో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాల న్నారు. అలాగే పిలిస్తే పలికే నేత మన ఆడారి ఆనంద్ కుమార్‌ను విశాఖ పశ్చిమ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్ర మంలో వార్డు అధ్యక్షులు భీశెట్టి గణేష్, నూకరా జు, కోరాకుల శంకర్, దాడి వాసు, ఇరవేణి, అనిత, జయరామ్, సత్య పాల్గొన్నారు.

ఓటుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న భూషణం మాస్టారు

విశాఖ విద్య: ఓటర్లలో చైతన్యం తీసుకొచ్చేం దుకు వినూత్న రీతిలో బుచ్చిరాజుపాలెంకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు భూషణం ప్రచారం చేస్తున్నారు. సీతారామరాజు కాలనీ పార్కులో శుక్రవారం వాకర్స్‌కు ఓటు విలువపై అవగాహనకల్పించారు. ఓటు విలువ చాటిచె ప్పేలా దుస్తులకు ప్లకార్డులను అమర్చి అక్కడికి వచ్చిపోయే వారందరికీ వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో తప్పకుండా ఓటేద్దాం అంటూ ప్రచారం చేశారు.

విద్యార్థులు లక్ష్యాలను చేరుకోవాలి



విద్యార్థులతో కృష్ణారెడ్డి

విశాఖ విద్య: విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, ఆ దిశ గా భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని ఏపీ ప్రైవేటు అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(అపుస్మా) రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రామకృష్ణ విద్యా సంస్థల అధినేత ఏ. కృష్ణారెడ్డి అన్నారు. రామకృష్ణ పాఠశాల విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించిన సందర్భంగా శుక్రవారం విజయో త్సవ సంబరాలు నిర్వహించి, విద్యార్థులను సత్కరించారు. ప్రిన్సిపాల్స్ రవీంద్రుడు, శ్రీని వాసరావులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యా ర్థులు బాగా చదువుకోవటం ద్వారానే భవిష్యత్ ఉంటుందన్నారు.

స్క్రాప్ వ్యాను దగ్ధం



దగ్ధమవుతున్న వ్యాను

అక్కిరెడ్డిపాలెం: స్క్రాప్ వ్యాను దగ్ధమైన సంఘ టన రాంనగర్‌లో చేటుచేసుకుంది. గాజువాక ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శుక్రవారం అక్కయ్యపాలెం నుంచి ఐరన్ స్క్రాప్‌తో వ్యాను రాంనగర్‌లోని స్క్రాప్ ఇండస్ట్రీస్‌కు వస్తుంది. ఈ సమయంలో వ్యాను నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీం తో వ్యాను డ్రైవర్ వ్యాను వదిలి దూరంగా వెళ్లి పోయాడు. వ్యాను పూర్తిగా దగ్ధమైందని ఎస్ఐ తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారితో ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం : జీవీఎంసీ 61వ వార్డు ప్రాంతానికి చెందిన పలువురు టీడీపీ,జనసేన కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ చేరారు. పార్టీలో చేరిన మహిళ లకు, యువయకులకు పార్టీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ కండువాలను కప్పి ఆహ్వానించారు. నక్కవానిపాలెం పార్టీ క్యాంప్ కార్యల యంలో శుక్రవారం ఈ చేరికల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆడారి ఆనంద్‌కు మార్ మాట్లాడుతూ రాష్టానికి జగన్‌మోహన్‌రెడ్డి పాలన ద్వారా అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని నమ్మి చాలా మంది పార్టీ లో చేరుతున్నారన్నా రు. వారంతా ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ, వార్డు పార్టీ అధ్య క్షుడు జీవీఎస్ఎన్.రాజు (కేబుల్ వాసు), జేసీఎస్ కన్వీనర్ భోగవల్లి నాగభూషణం, ఎం.అప్పా రావు, నూకరెడ్డి, బూస అప్పలరెడ్డి, వరలక్ష్మి, బాలు, మంగ, సోను తదితరులు పాల్గొన్నారు.

'పశ్చిమ'లో 16 నామినేషన్ల ఆమోదం



మాట్లాడుతున్న రిట్నరింగ్ అధికారి హుస్సేన్ సాహెబ్

కంచరపాలెం: విశాఖ పశ్చిమ నియోజకవర్గం-24 జ్ఞానాపురం జోన్-5 జోనల్ కార్యాలయం ఎన్నికల విభాగంలో శుక్రవారం ఎన్నికల పరిశీలకులు సీతారామ్, పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల రిటర్నిం గ్ అధికారి (ఆర్‌వో) హుస్సేన్ సాహెబ్ అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. అభ్యర్థుల సమక్షంలో నామినేషన్లను పరిశీలించారు. పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి 18 మంది అభ్యర్థులు 30 నామినే షన్లు దాఖలు చేసినట్లు తెలిపారు. నామినేషన్ పత్రాలు పరిశీలించిన అధికారులు 28 నామినేషన్లు, 16 మంది అభ్యర్థులను ఆమెదించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సతీమణి ఆడారి మాలతి, టీడీపీ అభ్యర్థి పి.గణబాబు కుమా రుడు పి.మౌర్య సింహాల నామినేషన్లను తిరస్కరించి నట్లు ఆర్‌వో హుస్సేన్ సాహెబ్ తెలిపారు.

ప్రభుత్వరంగ సంస్థలే ఆయువుపట్టు



మాట్లాడుతున్న ఉక్కు పరిరక్షణ కమిటీ నాయకుడు రామస్వామి

అగనంపూడి: దేశానికి ఆయువుపట్టు వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయా లనుకోవడం సరికాదని ఉక్కు పరిరక్షణ కమిటీ నాయ కుడు యు.రామస్వామి అన్నారు. దీనివల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు తీరని నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉక్కు ప్రైవేటీకరణకు నిరసనగా విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్న పాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో 1170వ రోజు ఆయన మాట్లాడారు. ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వరంగ సంస్థను కేంద్రం అమ్మజూపితే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిఘటించాలని కోరారు. లేక పోతే ప్రజల తిరుగుబాటు తప్పదన్నారు. పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా, వ్యతిరేక విధానాలు గొడ్డలిపెట్టు వంటివన్నారు. ప్రభుత్వరంగ సంస్థలన్నీ ఒకరిద్దరి చేతుల్లో పెట్టాలనుకుంటే ఉప్పెన తప్పదని, ఆ ఉప్పెనలో కేంద్ర పాలకులు కొట్టుకుపో తారని హెచ్చరించారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకుడు వరసాల శ్రీనివాసరావు, కార్మి కులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయంలో 'మధుబాల' షూటింగ్



ఆలయ ఆవరణలో షూటింగ్ సన్నివేశం

పెదగంట్యాడ: వుడా కాలనీ వినాయకనగ ర్‌లోని ప్రసన్న వేంకటే శ్వర స్వామి ఆలయం లో శుక్రవారం షూటిం గ్ సందడి నెలకొంది. ఆలయం ప్రాంగణం లో 'మధుబాల' చిత్రా నికి సంబంధించిన ముహూర్తపు సన్నివే శాన్ని శుక్రవారం చిత్రీక రించారు. 'తస్మాత్ జాగ్రత్త' చిత్ర దర్శకుడు ఉదయ్ కుమార్ కెమెరా స్విచాన్ చేయగా, మరో డైరెక్టర్ దేవకార్ క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా దర్శకుడు భూక శివ, రచయిత జీవన్ జీఆర్ మాట్లాడుతూ ఇది ఓ ప్రేమకథా చిత్రమ న్నారు. నర్సీపట్నంలోని ఓ చిన్న పల్లెలో చిత్రాన్ని చిత్రీకరిస్తామని చెప్పారు. మంచి కథతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నామని, ఒక్కో సన్నివేశం ఆలో చింపజేసేలా ఉంటుందని తెలిపారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తామన్నారు. గోపీ కృ ష్ణ హీరోగా, శివ ప్రసన్న హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి నిస్సీ సంగీతం అందిస్తున్నారు.

రామాలయ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజలో పాల్గొన్న ఆడారి ఆనంద్ కుమార్

గోపాలపట్నం: జీవీఎంజీ 98వ వార్డు కొత్తపాలెం శ్రీకృష్ణ దేవరాయ రావు సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్మాణమవుతున్న రామాలయ నిర్మాణ భూమి పూజలో ఆడారి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులతో కొద్దిసేపు నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు అయి తంశెట్టి రేణుకా గోపాలకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ ఆళ్ల పైడిరాజు, మాజీ కార్పొరేటర్ అయితంశెట్టి కోటే శ్వరరావు, 92వ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా పోలీసుల తనిఖీలు



నేతాజీ కూడలిలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

కంచరపాలెం: ఎన్నికల కమిషన్ సూచనలు మేరకు పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, హుస్సేన్ సాహెబ్ ఆదేశాల మేరకు కంచరపాలెం ఐదో పట్టణ పోలీసులు నేతాజీ ఫ్లైఓవర్ కూడలి అవుట్ పోస్ట్ వద్ద చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు. పోలీ సులు, జీవీఎంసీ అధికారులు నేతృత్వంలో విస్తృ తంగా తనిఖీలు నిర్వహించారు. కార్లు, ఆటోలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి వాహనం నంబర్ రాసుకున్నారు. స్పెషల్ ఫోర్స్ పోలీసులు, లా అం డ్ అర్డర్ ఏఎస్ఐతో పాటు 8మంది సిబ్బంది తని ఖీలు చేస్తున్నారు. ఏపీడీ అధికారి చిరంజీవి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్నికల్లో భారీగా మద్యం, నగదు చేతులు మారే అవకాశం ఉండొచ్చనే అనుమానంతో విస్తృత తని ఖీలు చేపట్టామన్నారు.

ఐపీఆర్‌లో పీజీ డిప్లమా కోర్సు

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మేథో హక్కులపై పీజీ డిప్లమా కోర్సును ప్రారం భించారు. ఈ మేరకు బ్రోచర్‌ను అంతర్జాతీయ మేథో హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం ఏయూ సెనేట్ మందిరం లో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం అత్యధికంగా పేటెంట్‌లు సాధించిన ఆచార్య ఎం.జేమ్స్‌స్టీఫెన్, టి కాబ్స్ ఈ నిర్వాహ కులు వై.రవికిరణ్, ఆచార్య సి.ఎస్.వి.సత్యనా రాయణరెడ్డిలను సత్కరించి, జ్ఞాపికలు బహూక రించారు. అంతర్జాతీయ మేథో హక్కుల దినోత్స వంలో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీల విజే తలను ఈ సందర్భంగా ప్రకటించారు.

ప్రజా మద్దతుతోనే ప్లాంట్ అమ్మకాన్ని అడ్డుకున్నా..

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్



మాట్లాడుతున్న ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్

సీతమ్మధార : స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీక రణకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు స్టేటస్ కో ఉత్తర్వులు జారీ చేసిందని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు, విశాఖ ఎంపీ అభ్యర్థి, గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి కేఏపాల్ వెల్లడించారు. ఆశీలమెట్టలోని కేఏ పాల్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మద్దతుతోనే ప్లాంట్ అమ్మకం అడ్డుకున్నానని తెలిపారు. హైకోర్టుకు 60 సార్లు హాజర య్యానని చెప్పారు. ఉక్కు ప్రైవేటీక రణ ఆపానని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సమావేశంలో జ్యోతి, ఏసుపాదం రవికుమార్, సుభాకర్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ఓటెయ్యండి

- జగనన్నతోనే పేదలకు మేలు
- వైఎస్సార్ సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్



బాజీ జంక్షన్ ఎస్సీ కాలనీలో ప్రచారం చేస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్

గోపాలపట్నం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో పేదల పక్షాన నిలబడి ప్రతీ ఇంటికి పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఆ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఎమెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ పిలుపునిచ్చారు. జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన జీవీఎంసీ 91వ వార్డు బాజీ జం క్షన్ ఎస్సీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. వారి బాగోగులు తెలుసుకున్నారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు జరిగిన మేలును వివ రించారు. పేదలకు మేలు జరగాలంటే జగన్‌మో హన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. 19 నెలల కాలంలో తాను చేసిన అభివృ ద్ధిని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. చేసిన అభి వృద్ధి..జగనన్న సంక్షేమ పథకాలకు ఓటెయ్యాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలుపొందితే నియోజక వర్గాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరే షన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, గృహ సారథులు, కన్వీనర్లు అనుబంధ సంఘాల నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆనంద్ కుమార్ గెలుపుతోనే అభివృద్ధి



పండ్ల దుకాణదారుడిని ఓటు అభ్యర్థిస్తున్న శ్రీధర్, అల్లా కృష్ణ

విశాఖ విద్య: వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆడారి ఆనంద్ కుమార్ గెలుపుతోనే నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి చెందుతుం దని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.కృష్ణ(అల్లా కృష్ణ) అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని 52వ వార్డు శాంతినగ ర్‌లో శుక్రవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీలో ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్ కుమార్, ఎంపీగా బొత్స ఝాన్సీలను గెలుపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. పశ్చిమ నియోజక వర్గంలో సుమారు రూ.100 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఆడారి ఆనంద్ కుమార్‌కు అధికారులతో ఉన్న సమన్వయంతోనే ఇది సాధ్యమైందన్నారు. అదే ఎమ్మెల్యేగా ఉంటే, నియోజకవర్గంను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతారన్నారు. సేవాభావం గల ఆనంద్‌కుమార్ ఇప్పటికే ఎంతో మందికి తన సొం త నిధులతో పింఛన్లు ఇస్తున్నారన్నారు. అలాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా అయితే మరిన్నిమంచి పనులు చేస్తారనే నమ్మకం ఉందన్నారు.ఎన్నికల సమయం లో ఓట్లు కోసమని వస్తున్న టీడీపీ నాయకుల కల్లబ ొల్లి మాటలు నమ్మవద్దన్నారు. మళ్లీ వచ్చేది వైఎ స్సార్‌సీపీ ప్రభుత్వమేనని, అందుకనే నియోజకవ ర్గంలో కూడా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎమ్మెల్యేగా ఉం టే, అందరికీ మేలు జరుగుతుందన్నారు. కార్యక్ర మంలో 52వ వార్డు పార్టీ నాయకుడు జియ్యాని మారుతీ, జీ. రామకృష్ణ, శ్రీదేవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్

- జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలి
- పశ్చిమలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలి
- వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్
- కార్యకర్తలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో ఆత్మీయ సమావేశం

మల్కాపురం : ఎన్నికలు సమీపిస్తున్నాయి..ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేయాల్సిన సమయం ఇది...అంతా అంకితభావంతో పనిచేసి సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎం తైనా ఉందని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. కార్యక ర్తలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, ముఖ్య నేతలతో ఆడారి శుక్రవారం సమావేశమ య్యారు. పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయాలన్నారు. నియోజకవర్గాన్ని పట్టించుకోని టీడీపీ ఎమ్మెల్యే గణబాబుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. వైఎస్సార్ సీపీ పశ్చిమ సమన్వయకర్తగా తాను బాధ్యతలు స్వీకరించిన నాటినుంచి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలు తెలియజేయాలని పిలుపుని చ్చారు. ఏ ఒక్క అవకాశాన్నిమనం జారవిడుచుకో కూడదన్నారు. మే 13వ తేదీ వరకు మనం ఎంత కష్టపడితే అంత మంచిమెజార్టీ వస్తుందన్నారు. ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలోని జరిగిన అభివృ ద్ధిని వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లపై ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉం టుందన్నారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ, జేసీఎస్ కన్వీనర్ భోగవల్లి నాగ భూషణం, వార్డు పార్టీ అధ్యక్షుడు జీవీఎస్ ఎన్.రాజు (కేబుల్ వాసు), దాడి సత్యనారాయణ (డిపో), నూకరెడ్డి , బాలు, బూస అప్పలరెడ్డి, ఎం.అప్పారావు,మధుబాబు,శంఖరరావు, సోను తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు, గృహసారథులు